వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 11 జనవరి 2025

# అబుధాబిలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్వర్యంలో ప్రవాసి దివస్ ఘనంగా వేడుకలు




మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి10: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలానికి చెందిన దుబాయ్ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ శుక్రవారం మాట్లాడుతూ.. ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ ప్రవాసీ దివస్,పురస్కరించుకొని,అబూధాబి లో కార్మికులను కలవడం జరిగి%శీ%ది. కార్మికులు అనేక సమస్యలను ప్రధానమైన ఈ క్రింది డిమాండ్లను ప్రవాసి దివస్ లో లేవనెత్తారు. మేము కోరుకున్నట్లుగా గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసేలా కృషీ చెయ్యలీ,తెలంగాణ లో కొత్త ప్రభుత్వ%శీ% గల్ఫ్ హామీ నెరవేర్చాలి,గల్ఫ్ దేశాలలో అమరులైన తెలంగాణ కార్మికులకు సంతాపం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. ఒక్క విషయం మా గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా పథకంలో సహజ మరణలను కూడా చేర్చాలి కేంద్రం,రాజా గౌడ్ మాట్లాడుతూ.... ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ(యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ)31 ఏళ్ల క్రితం18 డిసెంబర్ 1990 సంవత్సరంలో జరిగిన సమావేశంలో అందరు వలస కార్మికులు,వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది,అని బత్తిని రాజా గౌడ్ అన్నారు.

ఉన్న ఊరిలో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లడం వలసలకు ఒక కారణం కాగా అధిక వేతనాలు మరింత మెరుగైన జీవం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం మరొక కారణం.పల్లెల నుండి పట్టణాలకు గాని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గాని వెళ్లడాన్ని అంతర్గత వలసలు అంటారు. ఒక దేశం నుండి మరొకదేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారు,ఎన్నారైలకు 'ప్రాగ్జీ' ఓటింగు ప్రతినిధి ద్వారా,పరోక్ష పద్ధతిలో ఓటు వేయడం లేదా ఆన్ లైన్ ఓటింగ్ సౌకర్యం కల్పించడానికి అని ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి,కేంద్రమంత్రి జయశంకర్ నెలాలో పది రోజులు గల్ఫ్ దేశాలలో పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షి%శీ%చాలి,అదేవిధంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు ముంబయి లో ఏర్పాటు చేసిన విధంగా"విదేశ్ భవన్"ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి, అని రాజాగౌడ్ అన్నారు.


గల్ఫ్‌లొ వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయి వాపస్ వచ్చిన కార్మికులకు జీతం,బకాయిలు,ఉద్యోగ ముగింపు, ప్రయోజనాలు పొందడానికి కే%శీ%ద్ర ప్రభుత్వం న్యాయ సహాయం అందించాలి. భారత ప్రభుత్వం దౌత్యపరంగా కృషి చేసి సౌదీ అరేబియా కువైట్ దేశాలను ఒప్పించి హైదరాబాద్ లో కాన్సులేట్ లు ఏర్పాటు చేయించాలి,గల్ఫ్ దేశాలలో అమరులైన తెలంగాణ కార్మికులకు సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని పార్లమెంటు సమావేశాలు లో ఆమోదించాలి. అదేవిదంగా ముఖ్యగా కార్మికులు గల్ఫ్ దేశాల్లో తప్పిపోతున్నారు. కేంద్రం దీనిపై అధ్యయనం చేయాలి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లినవారు. తప్పిపోయినా మిస్సింగ్ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కేంద్ర%శీ% వహించాలి. గల్ఫ్ కార్మిక కుటు%శీ%బాలకు న్యాయం చేయాలి,అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ కేంద్రమని తెలిపారు. ఈ కార్యక్రంలో నరేష్ కుమారు శ్రీనివాసు రఘు కన్నయ్య శ్రీకాంతు కార్మికులు పాల్గొన్నారు.

## సర్పంచులకు పెండింగ్ బిల్స్ విడుదల గురించి



వాయిస్ టుడేనిర్మల్ జిల్లా ప్రతినిధి : గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ పదవి కాలంలో ప్రభుత్వము నిర్దేశించినటువంటి పనులను తూచా తప్పకుండా సర్పంచులు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేసినారు గ్రామపంచాయతీ ఎఫ్ ఎఫ్ సి నిధులు మరియు ఎస్ ఎఫ్ సి నిధులు మరియు జనరల్ ఫండ్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ మరియు ఎస్ డి పి పనులను పూర్తి చేసినారు సర్పంచులు గ్రామంలో అభివృద్ధి చేసినటువంటి పనులకు బిల్లులు రాక ఎందరో మంది సర్పంచులు ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది గ్రామ సర్పంచులు ఆర్థికంగా ఎంతో చిక్కిపోయినారు సర్పంచ్ పదవి కాలము ముగిసి సంవత్సర కాలము కావస్తున్నది కానీ సర్పంచులకు రావలసినటువంటి పెండింగ్ బకాయిలు ఇంతవరకు ప్రభుత్వము విడుదల చేయలేదు మాకు సంబంధించినటువంటి పెండింగ్ బకాయిలను విడుదల చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మేము ఈ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము.

## ఈ నెల 12న మెటుపల్లిలో ఆరెస్సెస్, పథ సంచలనం



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 10: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోనీ పథ సంచలనం కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల జనవరి 12 ఆదివారం నిర్వహిస్తున్నట్టు.. జగిత్యాల జిల్లా కుటుంబ ప్రభోధన్ ప్రముఖ్ గుంటుక గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సార్ ఎస్పీ క్యాంపు లోని కోదండ రామాలయంలో ఇట్టి కార్యక్రమం ప్రారంభం అయి ప్రధాన వీధుల గుండా కొనసాగనుందని ఆయన తెలిపారు. పథ సంచలనం అనంతరం ఇట్టి ఫంక్షన్ హాల్ లోనే జరిగే సమారోప్ కార్యక్రమంలో పూర్ణ గణవేష్ కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ఈ సభకి ప్రధాన వక్త గా తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ హాజరు కానున్నారు. ఈ పథ సంచలనం కార్యక్రమంలో మెటుపల్లి డివిజన్ కు చెందిన ఆరెస్సెస్ కార్యకర్తలు దేశభక్తులు వివిధ సంఘ్ నేతలు భారతదేశ ధర్మం కోసం అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కుటుంబ ప్రభోధన్ ప్రముఖ్ గుంటుక గంగాధర్ పిలుపునిచ్చారు.



## మెటుపల్లి పట్టణంలోని వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 10: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెటుపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పురాతనమైన చెన్నకేశవ స్వామి ఆలయం రామాలయం మురళి కృష్ణ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు మందిరాలను సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. మెటుపల్లి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తెల్లవారు జాము నుండే భక్తిశ్రద్ధలతో ఉత్తరాద్వారం ద్వారా ఆ భగవంతున్ని దర్శించు కొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం స్వామి వాళ్ళ తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## సోన్ మండల బిజెపి అధ్యక్షుడిగా మార గంగారెడ్డి



వాయిస్ టుడే)నిర్మల్ జిల్లా ప్రతినిధి : సోన్ మండల బిజెపి అధ్యక్షుడిగా నియమించిన బిజెపి అధిష్టానానికి, బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి బిజెపి నాయకులకు, పేరు పేరున కృతజ్ఞతలుబీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లికి పెద్దలు అంగీకరించలేదని..

## ప్రేమజంట బలవన్మరణం



మునిపల్లి, నారాయణఖేడ్, కల్హేర్: ఇద్దరూ ప్రేమించుకున్నారు.. కలిసి జీవించాలనుకున్నారు.. వారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో ఇద్దరూ కలిసి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మునిపల్లి ఎస్సై రాజేష్‌నాయక్ తెలిపిన వివరాలు.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్‌కు చెందిన కర్పె ఉదయ్‌కుమార్(21) మిర్చి వ్యాపారం చేస్తుంటాడు. మూడు నెలల క్రితం తన తండ్రి బాలకిషన్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో.. అప్పటి నుంచి మిర్చి వ్యాపారం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఎం.రోహిత(20) నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం ఇరు కుటుంబాలకు తెలియడంతో ఇటీవల గ్రామస్థుల సమక్షంలో ఇద్దరికీ సర్దిచెప్పారు.ఉదయ్‌కుమార్, రోహిత వివాహానికి ఇరు ఇళ్ల పెద్దలు అంగీకరించకపోవడంతో మనస్తాపం చెందారు. నిజాంపేట నుంచి 90 కిలోమీటర్ల దూరంలోని మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి శివారులోని హరిత రిసార్ట్‌కు గురువారం వెళ్లారు. రెస్టారెంట్‌లోని 103 నంబరు గదిని అద్దెకు తీసుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న పసుపు, కుంకుమతో స్థానిక ఆచారం ప్రకారం బొట్టు పెట్టుకొని.. పెళ్లి చేసుకున్నారు. అనంతరం గదిలోనే ఒకే తాడుతో ఇద్దరూ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. శుక్రవారం నిర్దేశిత గడువు దాటినప్పటికీ గదిని ఖాళీ చేయకపోవడంతో రెస్టారెంట్ సిబ్బంది తలుపులు తట్టారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి ఎస్సై రాజేష్‌నాయక్ చేరుకొని కిటికీలు బద్దలుకొట్టి చూసి.. ఇద్దరు ఫ్యాన్‌కు ఉరేసుకొని విగతజీవులుగా ఉన్నట్లు గుర్తించారు. గదిని బుక్ చేసిన ఆధారాల మేరకు ఇరువురి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం ఇరు కుటుంబీకుల సమక్షంలో గదిని తెరిచారు. మృతదేహాలను సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. రెస్టారెంట్ మేనేజర్ సాంబశివరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జనవరి 10 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి మహోత్సవాలను ఘనంగా




నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ భోగి మంటలను వెలిగించి ఉత్సవాలను ప్రారంబించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణతో వచ్చి గాలి పటాలను ఎగురవేసి ఆనందంలో నిమగ్నమైపోయారు. విద్యార్థిని విద్యార్థులకు రంగోలి (ముగ్గుల) పోటీలను నిర్వహించి, విద్యార్థులకు భహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం. రాజా రమేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లు యంత్రాల దొంగతనం

### పక్క జిల్లాల్లో అమ్మేందుకు సన్నహం గుట్టు చేదించిన పోలీసులు



వాయిస్ టుడే నిర్మల్ జిల్లా ప్రతినిధి 10: ఈజీ మనీ కోసం దొంగతనాలను మార్గంగా మల్చుకొని చివరికి జైలు పాలయ్యారు ఈ చోరీలు ఎల్లపల్లి గ్రామానికి చెందిన దుండగుల రవి మరియు శివరాత్రి రవి అను ఇద్దరు వ్యక్తులు వారి స్నేహితులతో కలిసి వ్యవసాయ యంత్రాలు దొంగతనం చేయడానికి వృత్తిగా ఎంచుకున్నారు పక్క జిల్లా నమ్మిన వారికి అనుమానం రాదు దొంగలించిన సామాగ్రిని అమ్మి సులభంగా డబ్బులు సంపాదించమని పథకం వేశారు వచ్చిన డబ్బులతో జ్వాలలు చేయవచ్చు అని భావించారు దుండగులు రవి మరియు శివరాత్రి రవి కలిసి వారి భావా అయినా సాగర్ తో కలిసి గత సంవత్సరం నవంబర్లో నెలలో కొండాపూర్ గ్రామంలో ఒక ఇంటి ముందరకా ఉన్న రోటివేటర్ను ఎవరూ లేని సమయంలో దొంగలించి దుండగులు రవికి చెందిన ట్రాక్టర్ లో వేసుకొని వెళ్లి దాచి ఉంచారు తర్వాత తేదీ 29 12 2024 రాత్రి సమయంలో దుండగుల రవి మరియు శివరాత్రి రవి వారి బంధువులు అయినా మాదాపూర్ కు చెందిన ప్రవీణ్ మరియు సాయిలు సహాయంతో మాదాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన వ్యవసాయ భూమిలో గట్టు రోటివేటర్ రాత్రి సమయంలో దొంగలించి దుండగులు రవి యొక్క ట్రాక్టర్ ట్రాలీ తో వేసుకొని ఇంటి పక్కన ఉంచారు ఈ ఉదయం ఆరోజు ఉదయం దుండగుల రవి డాక్టర్ ర్యాలీతో దొంగతనం రెండు రోటివేటర్లను ఆర్మూర్లో నిజాంబాద్ జిల్లా అమ్మేందుకు వెళ్లారు స్టోన్ పోలీసులు వారు వారు మాదాపూర్ ఐబి సమీపంలో పట్టుకున్నారు ఈ కార్యక్రమంలో సోని ఎస్ఐ గోపి సోన్ సిఐ నవీన్ కుమార్ మరియు సౌండ్ పోలీస్ సిబ్బంది నిర్మల్ ఎస్పీ శ్రీమతి డాక్టర్ షర్మిల ఐపీఎస్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్ గా ఐపీఎస్ పాల్గొన్నారు



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ వేడుకలు

మెటుపల్లి. వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 10: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మెటుపల్లి కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావుఅధ్యాపకులు విద్యార్థుల కోలాహాల మధ్య రంగురంగుల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో కళాశాల విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొని విభిన్న ఆకృతులతో సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా అందమైనటువంటి ముగ్గులు వేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ...... మన సంస్కృతి ఆచారాలు పండుగ విశిష్టతలను విద్యార్థులకు తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు కళాశాల నుండి నిర్వహించడం జరుగుతుందని ప్రతి విద్యార్థి రోజు కళాశాలకు వచ్చే విధంగా మన కళాశాలలో మధ్యాహ్న భోజనం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రతి విద్యార్థి కళాశాలకు రోజు వచ్చి ప్రత్యేకంగా నిర్వహించే స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు పొందాలని కోరారు. అందమైన ముగ్గులు వేసి గెలుపొందినటువంటి విద్యార్థినులకు బహుమతులను తపస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.లింబగిరి,మురళి జువెలర్స్ బెజ్జారపు మురళి,ప్రిన్సిపాల్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు టి హెచ్ టి సిహెచ్ శ్రీనివాస్,బి.శ్రీనివాస్,జగపతి, మహేశ్వరి, నరసయ్య, రాజేశ్వరరావు,ప్రతిభ,సుదర్శన్, వెంకటేష్,మంజుల స్వర్ణలత, జాకీర్, జమున,నవీన్ కుమార్,నాగేశ్వర్, అమీనా,పీరదౌసి,సాజియా, భార్గవి, బాలరాజు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.